గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

పాలకుర్తి, జూన్21: మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అకస్మికంగా తనిఖీ చేశారు. బసంత్‌నగర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో విద్యార్థుల గణితం చేయించారు, మధ్యాహ్నభోజనం రుచిగా వండాలని, నాణ్యతప్రమాణాలు పాటించాలని సిబ్బందిని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కనీసం 150మంది విద్యార్థులు ఉండాలని ఆదేశించారు. అనంతరం బసంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయం సందర్శించి, రికార్డు పరిశీలించారు. ఇటీవలే నూతనంగా వచ్చిన కలెక్టర్ ఒక్కసారిగా మండలంలో అన్ని కార్యాలయలు పర్యటించడంతో అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు.

కలెక్టర్‌ను కలిసిన విజిలెన్స్ కమిటీ సభ్యులు

కోల్‌సిటీ, జూన్ 21: నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ అధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య శుక్రవారం కలిసారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకవెళ్లారు. దళిత వర్గాలకు ఉపయోగపడే సివిల్ రైట్స్ జిల్లాలో తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారన్నారు. అంతర్గాం కాందిశీకుల సమస్యల పరిష్కరించాలని కోరారు. కలెక్టర్‌న కలిసిన వారిలో అంబేద్కర్ సంఘం నాయకులు మంతెన లింగయ్య, లింగమూర్తి, రవీందర్, బొందయ్య, సంకెనపల్లి లక్ష్మయ్య సందీప్, గణపతి, అశోక్ తదితరులున్నారు.

కారుణ్య నియామకాల ఉత్తర్వులు అందజేత

రామగిరి, జూన్ 21ః సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో23 మంది డిపెండెంట్లకు కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను జీఎం కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, పీఎం రవీందర్ రెడ్డి, డీవైపీఎం శ్రీహరి, సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

మంథని, జూన్ 21: విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మంథనిలోని పోచమ్మవాడలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోచమ్మవాడకు చెందిన బుద్ధార్థి నవీన్ అనే వ్యక్తికి కూతురు, కుమారుండగా, కుమారుడైన బుద్ధార్థి హర్షిత్(18) ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. నవీన్ పోచమ్మవాడలోని తన ఇంటి వద్ద మరో గది నిర్మించగా, దానికి కరెంట్ పనులు చేయిస్తున్నాడు. ఇంటి లోపల ఉన్న కరెంట్ మీటర్‌ను బయట పెట్టించేందుకు ఎలక్ట్రీషియన్‌తో పనులు చేయిస్తుండగా అతని కుమారుడు హర్షిత బయట ఇనుప స్టాండ్ పైకి లాగుతుండగా ఇంటి వైర్ కట్ అయింది. గమనించని హర్షిత్‌కు విద్యుత్ షాక్ తగిలి స్పృహ కోల్పోయి కింద పడి పోయాడు. దీనిని గమనించిన తండ్రి నవీన్‌తో పాటు కుటుంబ సభ్యులు హర్షిత్‌ను వెంటనే మంథని ప్రభుత్వ దవాఖాకు తరలించగా హర్షిత్ అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ ధృవీకరించారు. తండ్రి నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఒక్కగానొక్క కొడుకు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా తల్లిదండ్రులు రోదించిన తీరు అందరినీ ఎంతగానో కలిచి వేసింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

కాల్వశ్రీరాంపూర్, జూన్21: కోణాలకుంటలో చెరువుమట్టిని అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు తరలిస్తుండగా, ఊషన్నపల్లె గ్రామస్థులు అడ్డుకున్న సంఘటన శుక్రవారం జరిగింది. ముదిరాజ్ కులస్తులు గంగారంలో సంఘ భవన నిర్మాణం కోసం చెరువు మట్టిని తరలించేందుకు జేసీబీలు, ట్రాక్టర్లతో చెరువువద్దకు వచ్చారు. విషయం తెలుసుకున్న అదే గ్రామ పంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లె గ్రామస్తులు మట్టిని తీయనీయకుండా అడ్డుకున్నారు. దీంతో ఊషన్నపల్లె వాసులు, ముదిరాజ్ కులస్తుల మధ్య కొంతసేపు తోపులాట జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు ఊషన్నపల్లె వాసులు తరలి వెళ్లినట్లు తెలిసింది.రైతులకు ఉపయోగపడే చెరువుమట్టిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీయకుండా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గనుల వేలాన్ని నిరసిస్తూ ఆందోళన

రామగిరి, జూన్ 221: మందమర్రి ఏరియా శ్రావణపల్లి బొగ్గు బ్లాకు వేలం వేయడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్జీ-3 ఏరియాలో ఆందోళన చేపట్టారు. దేశ వ్యాప్తంగా 60 బొగ్గు బ్లాకులను హైదరాబాద్‌లో వేలం వేయనున్నారని తెలిపారు. అందులో మన సింగరేణి ప్రాంతానికి చెందిన శ్రావణపల్లి బ్లాక్ కూడా అందులో ఉందనీ, దాన్ని సింగరేణికి కేటాయించాల్సింది పోయి వేలం వేయడం ను అడ్డుకొని తీరుతామన్నారు. భవిష్యత్‌లో సింగరేణి సంస్థను పూర్తిగా ప్రైవేటీకరించే కుట్ర జరుగుతుందన్నారు. ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతగా వ్యవహరించి మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి, కొంరయ్య, వెంకటేశ్వర్లు, కుమార్, కామేశ్వరరావు, రాయమల్లు, శ్రీనివాస్, తిరుపతి తదితరులున్నారు.

పల్లెల అభివృద్ధికి ప్రత్యేక కృషి

పెద్దపల్లిరూరల్, జూన్ 21: పల్లెలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. మండలంలోని పెద్దకల్వలలో డీఎంఎఫ్‌టి నిధులు రూ.10లక్షలు, బొంపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ రూ.10లక్షలతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఏడెల్లి శంకర్, జక్కుల రుక్కమ్మ లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

కాలనీల్లో పర్యటించిన నాయకులు

పాలకుర్తి,జూన్21: బసంత్‌నగర్ కేశోరాం వర్కర్స్ కాలనీలో ఇటీవల విజయం సాధించిన కాంట్రాక్టు కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి, ప్రధానకార్యదర్శి మాదాసు శ్రీనివాస్‌లు పర్యటించారు. కార్మికులు ఆశీర్వదించి, ఓట్లు వేసి విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. జెట్టాపు, హెచ్‌టైపు, వర్కర్స్ కాలనీలోని సమస్యలు త్వరలోనే యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. కాలనీవాసులు కౌశికహరి, మాదాసు శ్రీనివాస్‌లను సన్మానించారు. పాలకుర్తి, ఈసాలతక్కళ్లపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రధానకూడళ్లలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ధర్మారం,జూన్21: జక్కన్నపల్లి ఎస్టీ మినీ గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీజీటీడబ్ల్యుఆర్ఐఈఎస్ వరంగల్,కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటర్ డీఎస్ వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటో తరగతిలో 30, రెండో తరగతిలో 20,మూడో తరగతిలో 7, నాలుగులో 7, ఐదులో 10 సీట్ల చొప్పున ఖాళీ ఉన్నట్లు వివరించారు. ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం కోసం విద్యార్థినులు తమ దరఖాస్తులను ఈనెల 28లోగా పాఠశాలలో అందజేయాలని ఆయన పేర్కొన్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో యోగా వేడుకల్లో బెలూన్లను విడుదల చేస్తున్న జీఎం

మంథని : ధ్యానం చేస్తున్న పుట్ట మధు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

మంథని, జూన్ 21: యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం వాకర్స్‌తో కలిసి పుట్ట మధూకర్ యోగా సాధన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వాకర్స్ పాల్గొన్నారు. స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు (మంథని)లో ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ డే నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామగిరి, జూన్ 21: ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించారు. శిక్షకురాలు సూదుల మల్లేశ్వరి పర్యవేక్షణలో అధికారులు, ఉద్యోగులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు రామచంద్రారెడ్డి, కోట రవీందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణతోపాటు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, మంథని సీఐ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన వహించగా, సూపరింటెండెంట్ రవికుమార్, యోగా శిక్షకులు బాలయ్య, డా.శరణ్య, ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణారెడ్డి, సునీల్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు వినోద్, ఎలియాజర్, తిరుపతి, రాజు, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

పెద్దపల్లి,జూన్21: యోగాతో ఆరోగ్యం మెరుగుపడుతుందని డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్ తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి భూంనగర్‌లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో యోగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ఇన్‌చార్జ్ డాక్టర్ శ్రీవాణి, వైద్యులు నిహారిక, విమల, కుమారి, శ్రీవాణి, కేశవరెడ్డి, మమత, శ్రవణ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఐటీఐ మైదానంలో ఘనంగా నిర్వహించారు. వాకర్స్ యోగా చేశారు. యోగా గురువు రవి యోగా ఆవశ్యకత వివరించారు. అనంతరం మొలకెత్తిన విత్తనాలు, పండ్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు కొమ్ము జగన్, కార్యదర్శి వెంకటేశ్వరరావు, కోశాధికారి సంపత్ రావు, ఈసీ మెంబర్స్ కొట్ట లక్ష్మయ్య, రాజ మౌళి, ధరణి సతీశ్, దీటు సతీశ్, కొమ్ము సుధాకర్, కనకయ్య, శ్రీపతి సదయ్య, మల్లేశం పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

గోదావరిఖని : యోగాసనాలు వేస్తున్న జీఎం, ఉద్యోగులు

జూలపల్లి, జూన్ 21 : జూలపల్లిలోని సర్కారు దవాఖానలో వైద్య సిబ్బంది పలు ఆసనాలు వేశారు. మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, సీహెచ్‌వో ఖలీమొద్దీన్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలిగేడు, జూన్ 21: లాలపల్లి శ్రీ మల్లికార్జు స్వామి దేవాలయ ప్రాంగణంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోదాటి వెంకటరమణారావు ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం సత్తిరెడ్డి, నాయకులు బద్దం మల్లారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, విజయభాస్కర్, సురేశ్, తిరుపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి విద్యానికేతన్‌లో

పెద్దపల్లి కమాన్, జూన్ 21: పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్‌లో యోగా శిక్షకుడు నూక శ్రీధర్ విద్యార్థులతో పలు ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మారంలో..

ధర్మారం,జూన్21: నందిమేడారం జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి సచిన్ వెంకట్ రెడ్డితో పాటు న్యాయవాదులు యోగాసనాలు వేశారు. మండల కేంద్రంలో పతంజలి యోగా గురూజీ జంగిలి సుధాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. శ్రీకృష్ణ అష్టాంగ యోగా గురూజీ ఎండి సలీం ఆధ్వర్యంలో అభ్యాసకులు గౌతమ బుద్ధ ఫంక్షన్ హాలు నుంచి క్రీడా ప్రాంగణం వరకు ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా గురూజీ సలీంను,రాష్ట్ర స్తాయి యోగ అవార్డు గ్రహీత చెనెల్లి మల్లేశంను సీనియర్ యోగా సభ్యుడు ఎలగందుల అశోక్, దేవి రాజలింగయ్య, మామిడిశెట్టి శ్రీనివాస్ ఏఏంసీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి సన్మానించారు. సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్ కరస్పాండెంట్ జైన సురేశ్ కుమార్ ఆధ్వర్యంలో, సాందీపని పాఠశాల కరస్పాండెంట్ పూస్కూరు రామారావు, హెచ్ఎం పాములపర్తి శ్రీనివాస్ అధ్వర్యంలో విద్యార్థులతో యోగసనాలు చేయించారు. కార్యక్రమాలలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లి స్వామి, చింతపండు నర్సింగం, ఈరవేని రాజ్‌కుమార్,కౌశిక్,పూసాల శ్రీధరా చారి, మల్యాల సత్యనారాయణ,గోళ్ల చిలుకయ్య,దాగేటి కొమురయ్య, బొమ్మగాని సతీష్,దయా ఉదయ్,దేవి సంజయ్ కుమార్,దేవి సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో

గోదావరిఖని, జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయం వద్ద ఉద్యోగులు, అధికారులు యోగాసనాలు వేశారు. జీఎం చింతల శ్రీనివాస్ యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ ఎస్ఓటూ జీఎం రామ్మోహన్‌రావు, పర్సనల్ ఏజీఎం సీహెచ్ లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, యోగా శిక్షకులు, ఉద్యోగులు ఉన్నారు.

ఆర్జీ-2లో

యైటింక్లయిన్ కాలనీ జూన్ 21 : స్థానిక జీఎం కార్యాలయం ఆవరణలో యోగా డే నిర్వహించారు. ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారా యణ యోగా విశిష్టతను వివరించారు. ఆనంతరం అధికారులు వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. ఆర్జీ-2 డివిజన్‌లోని వివిధ విభాగాల్లో యోగా డే నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ జీగురు రవీందర్, ఓసీపీ-3 పీఓ మధుసూధన్, డీజీఎం (ప) జీ. రాజేంద్రప్రసాద్, డీజీఎం(సి) ధనుంజయ, డీజీఎం(ఐఈడీ) మురళీకృష్ణ, పర్యావరణ అధికారి కొత్తూర్ సురేష్‌బాబు, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పీఎం అనిల్ కుమార్, డీవైపీఎం వేణుగోపాల్, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మేము సైతం...యోగాభ్యాసం..

కోల్‌సిటీ, జూన్ 21: గోదావరిఖని రమేశ్ నగర్‌కు చెందిన పలువురు గృహిణులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యోగాసనాలు వేశారు. యోగా విశిష్టతను చాటారు. ఇందులో సరిత, శైలజ, మాధవి, మానస, సంధ్య, కే.స్వరూప, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమానికి ఊపిరి పోసిన జయశంకర్

మంథని, జూన్ 21: ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు జయశంకర్ అని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా స్థానిక బొక్కలవాగు బ్రిడ్జిపై జయశంకర్ విగ్రహానికి జడ్పీ చైర్మన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతపై ఆయన ఎన్నో పుస్తకాలను రాయడంతో పాటు దేశ, విదేశాల్లో ప్రసంగాలు చేశాడన్నారు. మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడటానికి జయశంకర్ కారణమన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, ఆరెపల్లి కుమార్, గర్రెపల్లి సత్యనారాయణ, కాయితి సమ్మయ్య, మాచి డి రాజుగౌడ్, బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, బత్తుల సత్యనారాయణ, గొబ్బూరి వంశీ, మంథని లక్ష్మణ్, వెల్పుల గట్టయ్యలు పాల్గొన్నారు.

ఘన నివాళి

మంథని, జూన్ 21: తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్‌సర్‌కు మంథని పట్టణంలో ఆయా పార్టీలు, సంఘాల నాయకులతో పాటు అధికారులు ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్‌రెడ్డి, ఎంపీపీ కొండ శంకర్, కౌన్సిలర్ గుండ విజయలక్ష్మి పాపారావు,నక్క నాగేంద్ర శంకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు (మంథని)లో జయశంకర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డిలతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు బొక్కలవాగు బ్రిడ్జిపై ఉన్న జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షుడు ఐలయ్యయాదవ్, రాష్ట్ర కార్యదర్శి మంథని విజయ్ కుమార్, అధ్యక్షుడు జాడి జంపయ్య, ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్ పాల్గొన్నారు.

మంథని : నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, జూన్ 21 : జూలపల్లిలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మండల స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెజ్జంకి రమేశ్, మండలాధ్యక్షుడు కంచె శ్రీనివాస్, నాయకులు కనపర్తి రాజేందర్, ముమ్మాడి రవి, సిరికొండ శేఖర్, కంచె నర్సింహాచారి, ఉప్పుల నరేందర్, కొండపర్తి అశోక్ పాల్గొన్నారు.

తెలంగాణలో బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి ఇవ్వాలి

గోదావరిఖని, జూన్ 21: తెలంగాణలోని నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణికి అప్పగించాలని ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లారెడ్డిగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం గనుల వేలంకు నిరసనగా బొగ్గు గనుల వద్ద, ఓసీపీ 5లో కేంద్రానికి వ్యతిరేకంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేపట్టిన ధర్నాలు, నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. బొగ్గుబ్లాక్‌లను వేలం వేయకుండా సింగరేణికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు సింగరేణిని ప్రైవేటీకరించమని పేర్కొన్న ప్రధాని మోదీ ఇప్పుడు బొగ్గు బ్లాక్‌లను వేలం వేస్తామని ప్రకటన చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇదివరకు వేలంలో పోయిన సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లను కూడ సింగరేణికి కేటాయించాలన్నారు. 60బొగ్గుబ్లాక్‌లను వేలం ద్వారా ప్రవేటు పరం చేయుటకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు విచ్చేయడాన్ని ఏఐటీయూసీ వ్యతిరేఖిస్తుందన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు సంకె అశోక్, వెంకట్‌రెడ్డి, బొగె సతీశ్‌బాబు, దొంత సాయన్న, నాయిని శంకర్, చెప్యాల భాస్కర్, మనాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, నాగేంద్రకుమార్, చంద తిరుపతి, సంపత్, రవి, రాజబాబు, మల్లేశ్ ఉన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు

వేలంలో సింగరేణి పాల్గొనకూడదు

సింగరేణి కోల్ బ్లాక్‌ల వేలంలో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి కంపెనీ పాల్గొనకూడదని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈమేరకు హెచ్ ఎంఎస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఐక్యవేదిక సమావేశంలో పలు తీర్మాణాలు చేసుకున్నారు. గనుల వేలంకు నిరసనగా ఈ నెల 24 నుంచి జూలై 3 వరకు బొగ్గు గనుల వద్ద గేట్ మీటింగ్‌లు, కొత్తగూడెం, భూపాలపల్లి, శ్రీరాంపూర్, గోదావరిఖనిలోని ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మిట్‌లు, జూలై 3న హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో పెద్ద ఎత్తున మేధావులు, ట్రేడ్ యూనియన్‌లతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుటకు తీర్మాణం జరిగింది. ఐక్య వేదిక కన్వీనర్ రియాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ, జీఎల్‌బీకేఎస్ నాయకులు జే నారాయణ, ఐ కృష్ణ, ఈ నరేశ్, కుమారస్వామి, కామెర గట్టయ్య, జీ రాములు, రాయమల్లు, రామకృష్ణ, రాజేందర్, ఏడు కొండలు, దామోదర్‌రెడ్డి, కోటగిరి పాపయ్య, తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

పెద్దపల్లి, జూన్21: హాస్టల్ సంక్షేమ అధికారి, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో హాస్టల్ సంక్షేమ అధికారి, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టల్ సంక్షేమ అధికారులు, డివిజనల్ అకౌంట్స్ అధికారి పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సీబీఆర్‌టీ (కంప్యూటర్ బేసిడ్ రిక్రూట్మెంట్ టెస్ట్) విధానం ద్వారా ఈ నెల 24 -29 వరకు హాస్టల్ సంక్షేమ అధికారి, జూన్ 30 నుంచి జూలై 4 వరకు డివిజనల్ అకౌంట్స్ అధికారి పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్స్‌లో పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేయడం జరుగుతుందని, బయోమెట్రిక్ హాజరు నమోదు కాకుండా అభ్యర్థులు ఎవరు పరీక్ష కేంద్రాన్ని విడిచి పెట్టవద్దని సూచించారు. సమావేశంలో డీసీపీ (అడ్మిన్) రాజు, సీఐ కృష్ణ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మేరాజ్ మహ్మూద్, కలెక్టరేట్ సీ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాశ్, సంబంధిత అధికారుల, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

పెద్దపల్లిరూరల్, జూన్ 21: పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్‌వాడీ టీచర్లు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ సూచించారు. పెద్దకల్వలలోని ఐఎంఏ హాల్‌లో అంగన్‌వాడీ టీచర్లకు సవరించిన పాఠ్యప్రణాళిక అంశాలపై శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ప్రారంభించారు. తమ నైపు